# రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా పక్కడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ ద్వార పరిష్కారానికి చర్యలు**




వరంగల్ జూలై 30(వాయిస్ టుడే ప్రతినిధి ) లక్ష నుండి లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి , రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా పక్కడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, టెస్కాబ్ చైర్మన్. రవీందర్ రావు, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు.

రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ సత్య శారదా మాట్లాడుతూ, రెండు విడత లలో కలిపి మన జిల్లాలో మొత్తం 36 వేల 561 మంది రైతులకు 255.58 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 22 వేల 51 మంది రైతులకు దాదాపు 113 కోట్ల రూపాయల మేర రుణాలు రైతుల ఖాతాల్లో జమచేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు.

రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద వరంగల్ జిల్లాలో ఉన్న 14 వేల 510 మంది రైతులకు రూ.142 కోట్ల 58 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. జిల్లాలోని 13 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండల ల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్రావు మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయ చరిత్రలో రుణమాఫీ ఒక చారిత్రక ఘట్టమని అన్నారు. ఇప్పటికే లక్ష రూపాయల రుణం ఉన్నవారికి రుణమాఫీ జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబోయే కాలంలో తెలంగాణ రైతాంగానికి పంట బీమా, రైతు భరోసా అందించి రైతే రాజు అనేలా తెలంగాణ రైతాంగం గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, టెస్కాబ్ చైర్మన్, ఆదనవు కలెక్టర్ చేతుల మీదుగా రెండో విడత రైతు రుణ మాఫీ చెక్కు ను రైతులకు అందజేశారు.

అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, జిల్లా ఉద్యానవనాల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, మండల అధికారులు,పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సి ఈ ఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు,ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు ఎన్. హెచ్. ఎస్ ఉద్యోగుల మహాధర్నా

**ధర్నాలో రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**




వరంగల్ జూలై 30 (వాయిస్ టుడే ప్రతినిధి ) ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న వివిధ రకాల సిబ్బందిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ నరసింహ, ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఉద్యోగులు మంగళవారం నాడు కమిషనర్ కార్యాలయం ముందుట మహాధర్నా నిర్వహించడం జరిగింది.

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈ ధర్నా ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17514 ఎన్హెచ్ఎంలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని , శ్రమ దోపిడికి గురవుతూ పేద ప్రజల ఆరోగ్యమే పరమావదిగా భావించి పని చేస్తుంటే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించకుండా కాలయాపన చేయటాన్ని విమర్శించారు. గత ఏడు నెలల పిఆర్సి బకాయిలు మరియు మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని,హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్, కల్పించాలనీ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8నెలలు గడుస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థల్లో దిగులకు పనిచేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు 4వ తరగతి సిబ్బందికి 26వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు, 4000 మందికి 510 జీవోలో అన్యాయం జరిగింది వారికి న్యాయం చేయాలని జీవో సవరించి పెంచకుండా గత ప్రభుత్వం లాగానే దాట వేస్తుందని, వెంటనే కనీస వేతనాలు పెంచాలని ధర్నా ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నూకల అంజి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే హెచ్ఆర్డీఏ పాలసీ ఇంప్లిమెంటేషన్ చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, జ్యోతి, శ్రావణ్, అనిత, తిరుమలేష్, సంతోష్, కరుణ, దేవనబోయిన బాపు యాదవ్, రాజ్ కుమార్, మల్లేష్, మునీర్, అనిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ 44 లక్షల మంది రైతులకేనా?: ఏలేటి



రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులుంటే 44 లక్షల మందికే రుణమాఫీ చేశారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. వ్యవసాయ పథకాల కింద రైతులకు సాయం అందించేందుకు రూ.49 వేల కోట్లు అవసరం కాగా బడ్జెట్లో రూ.33 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. బడ్జెట్లో కేటాయింపులు సరిపోవన్న విమర్శపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ రాష్ట్రం నుంచి బీజేపీ తరపున 8మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదన్నారు.




## క్షేమంగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ (వాయిస్ టుడే) జూలై 30: ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చాల్సిన బాధ్యత మీపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటి ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సును మంగళవారం స్థానిక ములుగు రోడ్డులోని వెంకటేశ్వర గార్డెన్స్‌లో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయిన ఈ సదస్సులో ముందుగా ఆటో డ్రైవర్లు ఎవిధంగా రోడ్లపై ఏ విధంగా డ్రైవింగ్ చేయాలి, ఎలాంటి నిబంధనలను పాటించాల్సి వుంటుదనే దానిపై ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఆర్.టి.ఓ అధికారులకు సూచించారు. అలాగే ఈ సదస్సు ఆటో డ్రైవర్లు ఎదుర్కోంటున్న సమస్యలను కూడా పలువురు ఆటో డ్రైవర్లు పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖాకీ యూనిఫారం ధరించే పోలీస్, ఆటోడ్రైవర్లు ఇరువురు ప్రజలకు సేవలందించేవారమని, ప్రధానంగా నగరంలో ఎంతో మంది డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ఆటోలు నడుపుతున్నారు. వీరికి ప్రమాదవశాత్తు ఎదైన జరిగితే భీమా నుండి ఎలాంటి లబ్ధి రాదని, కావున లైసెన్స్ లేని డ్రైవర్లకు ట్రాఫిక్ మరియు ఆర్.టి.ఒ అధికారులతో సమన్వయంతో లైసెన్స్‌లు అందించేందుకు పూర్తిగా కృషి చేస్తామని, నగరంలో తిరిగే ఆటోల సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత ట్రాఫిక్ స్టేషన్లలో వుండే విధంగా ఆటో డ్రైవర్ల యూనియన్ జాగ్రత్త పడాలని, ఆటో డ్రైవర్ల క్షేమంగా కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని ప్రధానంగా అర్ధరాత్రి వేళకూడా ట్రై సిటికి వచ్చిన ఇతర ప్రదేశాల నుండి వచ్చే ప్రజలను ఆటో డ్రైవర్లను వారిని క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తారనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని, ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ఆటోలను నడపాల్సి వుంటుందని. ఆలాగే రోడ్లపై ఇతర వాహనదారులకు ఇబ్బంది పెట్టేవిధంగా రోడ్లపై ఆటోలను నిలపవద్దని,ఆటో వెనుక భాగంలో ఎలాంటి ప్రచార పోస్టర్లు లేకుండా చూడాలని, దయచేసి సౌండ్ బాక్స్‌లు, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, మీరు చేసే చిన్న పోరపాట్ల వల్ల ఎంతో మంది ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం పోంచి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సదస్సులో తమ ఆటో ప్రయాణికులు మరిచిపోయిన ఖరీదైన వస్తువులని తిరిగి అందజేసిన ఆటో డ్రైవర్లను పోలీస్ కమిషనర్ సత్కరించారు. ఈ సందర్బంగా పోలీస్ జాగృతి కళాబృందం సభ్యుల బృందగానం ఆటో డ్రైవర్లను ఆలోచింపజేసినవిగా వున్నాయి. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఎసిపి సత్యనారయణ వరంగల్ ఏసిపి నందిరాంనాయక్ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు రామకృష్ణ షూకూర్ నాగబాబు ఆర్.టి.ఓ అధికారులు రామేష్ రాథోడ్ జైపాల్ రెడ్డి ట్రాఫిక్ ఎస్.ఐలు విజయ్ రామారావు ఉమాకాంత్‌తో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.



## బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

వరంగల్ జూలై 30 (వాయిస్ టుడే) ఖిలా వరంగల్ 40వ డివిజన్ కరిమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చిన రెగ్యులర్ ఉపాధ్యాయుల మంగళవారం నాడు మాజీ ఎస్ఎంసి చైర్మన్ అత్తర్ ఆధ్వర్యంలో వారికీ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. సన్మానం పొందిన వారిలో శ్రీనివాసులు, శ్రీవాణి, అశోక్ తిలక్, ఎమ్మెస్సార్ శైలజ తో పాటు ప్రమోషన్ పై వచ్చిన ఉపాధ్యాయులు మురళీధర్, విశ్వ ప్రసాద్, శేషాచార్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అత్తర్ మాట్లాడుతూ నగరంలో ఎంతో గొప్ప పేరు ఉన్న కరీమాబాద్ ఉన్నత పాఠశాలను మరింత గొప్పగా తీర్చిదిద్దడంలో ప్రస్తుతం ఉన్నటువంటి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్మాస్టర్ రమేష్, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ జయప్రకాష్ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు సతీష్, మోయిన్, సులేమాన్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న జర్నలిస్టు కృష్ణను పరామర్శించిన టి.ఎస్.జే.యూ నాయకులు



వరంగల్,జూలై30 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టి.ఎస్.జే.యూ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగబత్తిని కృష్ణ అనారోగ్య సమస్య రీత్యా హైదరాబాద్ లోని బేగంపేట మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొంటున్నాడు. విషయం తెలుసుకున్న టీ.ఎస్.జే.యు కేంద్ర, రాష్ట్ర యూనియన్ నాయకులు మంగళవారం కృష్ణ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేషనల్ యూనియన్ జర్నలిస్ట్స్, ఇండియా (ఎన్.యు.జె) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం గౌడ్, టి.ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, యు. మహేష్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికొండ గంగరాజు, సహాయ కోశాధికారి ఆవునూరి కుమారస్వామి, సహాయ కార్యదర్శి నాగపురి నాగరాజు తదితరులు ఉన్నారు.



## బి సి డిక్లరేషన్ వెంటనే హామాలు చేయాలి

**రాష్ట్ర బడ్జెట్‌లో బిసిల తీరని అన్యాయం**

**బిజెపి ఆధ్వర్యంలో మహా ధర్నా**

వరంగల్ జూలై 30 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బీసీ డిక్లరేషన్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటికీ 8 నెలలు గడుస్తున్న చేయకపోవడంపై తెలంగాణ రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు గండమళ్ళ ఆనంద్ గౌడ్ పిలుపుమేరకు

మంగళవారం నాడు ఖమ్మం ప్రధాన రహదారి పై ధర్నా కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఖిలా వరంగల్ మండల రెవెన్యూ (MRO) ఆఫీస్ ముందు ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో ప్రకటించిన డిక్లరేషన్ హామీల అమలు ఊసేలేదని బిసి లకు అసలు బడ్జెట్లో కేటాయింపులు లేవని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ నిధుల ప్రస్తావన లేదని ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే ఇస్తానన్న 2వ విడత గొర్రెల పంపిణీ ఎక్కడ అయన ప్రశ్నించరు. చేతివృత్తులకు సాయం బీసీ యువత, చిరు వ్యాపారుల కోసం, విద్య కోసం 10 లక్షల వరకు రుణాలు ఎక్కడ అని రాష్ట్ర జనాభా సగం పైగా ఉన్న బిసి లకు 9000 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం మని అయన అన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధం నరేష్, కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునారెడ్డి, రత్నం కృష్ణ కిషోర్ బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, గోకికర్ అనిల్ బిజెపి సీనియర్ ఎస్సీ మోర్చా నాయకులు మార్టిన్ లూథర్, మాదాసి రాజు, ఓబిసి మోచ తూర్పు నియోజకవర్గం కోఆర్డినేటర్ కొమాకుల నాగరాజు,ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పోశాల సతీష్ తదితర బిజెపి సీనియర్ నాయకులు పదాధికారులు డివిజన్ అధ్యక్షులు మహిళలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.